ప్రజాశక్తి
శుక్రవారం 31 మార్చి 2023
5
కర్నూలు



సరదా డ్రింక్.. గోలి సోడా..!

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

గోలీసోడా.. ఆ పేరు వింటే ఓ ఎమోషన్..గోలీసోడా కొడుతుంటే ఆస్వాదించడం ఆనాటి పిల్లవాళ్లకు భలే సరదా..తల్లిదండ్రులను బతిమిలాడి గోలీసోడా కొనుక్కున్న పిల్లాడికి వరల్డ్ కప్ గెలిచినంత సంబురం.. కూల్‌డ్రింక్స్ మార్కెట్లోకి వచ్చాక గోలీసోడా కనుమరుగైపోయింది. అయితే, అదేమి కాలగర్భంలో కలిసిపోదు కదా..అందుకే మళ్లీ కొత్తరూపుతో మనముందుకొచ్చేసింది. ఈ గోలీసోడా.. తీరొక్క రంగులు.. తీరొక్క ఫ్లేవర్స్‌తో ఆకట్టుకుంటోంది. యువతకు కొత్త ఉపాధి చూపుతోంది..అలా వెలిసిందే ఈ గోలీసోడా..!!

గోలీ సోడా లేదా బంటా సోడా లేదా గోటి సోడా అనేది ఒక కార్బోనేటేడ్ డ్రింక్. దీనిని నిమ్మకాయ ఫ్లేవర్ తో కూడా తయారు చేస్తారు. ఈ గోలీ సోడా అనేది 19వ శతాబ్దం నుంచి మన భారతదేశంలో ఫుల్ ఫేమస్ అయ్యింది. ఇప్పటికీ ఈ గోలీసోడా చాలా చోట్ల విక్రయిస్తున్నారు. దీని రుచి చాలా అద్భుతంగా ఉంటుంది. వేసవికాలంలో దాహార్తిని తీరుస్తుంది. అయితే దీని వెనుక పెద్ద చరిత్రే ఉంది. ఆ చరిత్ర గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



1872లో ఇంగ్లాండుకు చెందిన ఇంజనీర్, ఇన్వెంటర్ హిరమ్ కాడ్ ఇండియాలో కార్బొనేటెడ్ డ్రింక్స్ అందుబాటులోకి తేవాలనుకున్నారు. అలా ఆలోచన చేసి కొద్ది రోజుల తర్వాత అతను ఈ సాఫ్ట్ డ్రింక్స్ పేటెంట్ కూడా పొందారు. ఆపై ఇండియాలో గోలి సోడా తయారు చేయించారు. ఈ సీసా పైభాగంలో ఒక రబ్బర్ వాషర్ ఉంచి దాని నుంచి గ్యాస్ సిలిండర్ ద్వారా సోడా గ్యాస్ ఫిల్ చేసేవారు. అలానే సీసాలో నిండుగా కాకుండా కొంత గ్యాప్ ఇచ్చి నీటిని నింపేవారు. ఆ బాటిల్ లోని గ్యాస్‌ను మెషిన్ ద్వారా పట్టించినప్పుడు గోలీ వాషర్ లోపలికి వెళ్ళి పోతుంది. ఆ తర్వాత ఒక మార్బుల్‌ను రబ్బర్ వాషర్ మధ్యలో ఉంచేవారు. ఇక ఈ సీసాని కిరాణా షాపులతోపాటు ఇతర దుకాణాలకు కూడా సరఫరా చేసేవారు. ఇప్పుడు ఈ సోడాలను రకరకాల ఫ్లేవర్స్ తయారు చేస్తూ రూ.5 నుంచి రూ.25 ధరలతో అమ్ముతున్నారు. ఇదండీ గోలీసోడా వెనుక ఉన్న కథ.

గోలి సోడా చూస్తేనే పాత కాలంనాటి సినిమా గుర్తుకొస్తుంది. సోడా సోడా ఆంధ్ర సోడా! సోడా తాగరా తెలుగోడా చల్లని సోడా అనే పాట ప్రతి నోట వినపడేది. వేసవి వచ్చిందంటే పట్టణంలో పల్లెల్లో గోలి సోడాకు భలే గిరాకీ ఉండేది. కాలానుగుణంగా వచ్చిన మార్పులలో భాగంగా గోలి సోడా మార్పును సంతరించుకుంది. వేసవి వచ్చిందంటే ఎటు చూసినా పట్టణంలో పల్లెల్లో గోలి సోడా కు చెక్క ఓపెన్‌కు సైకిల్ ముక్క తొడిగి సోడా కొడుతుంటే కుయిమనే శబ్దం వచ్చేది. ఆ శబ్దానికి పిల్లలు సోడా వచ్చిందని పరుగులు తీసేవారు. నాడు పది పైసలు ఇచ్చి చల్లని సోడా పరవశించి పోయేవారు. ప్రస్తుతం నేడు రూ.10 అయింది. సినిమాకి వెళ్ళిన ఇంటర్వెల్ సమయంలో గోలి సోడా శబ్దాలు వినిపించేవి. ఎటు చూసినా గోలి సోడా కనిపించేది.

నేడు కర్నూలు పట్టణంలో కేవలం నాలుగు చోట్ల మాత్రమే గోలి సోడా విక్రయ కేంద్రాలు ఉన్నాయి. సీసాలు శుభ్రంగా కడిగి చాక్రీను కలిపి నీరు నింపి మిషన్‌లో తిప్పి గ్యాస్ నింపేవారు. దానితో గోలి మూతికొచ్చి సీసాలో కరుచుకునేది. అది కావాలన్నప్పుడుఓపెన్ చేసి ఇచ్చేవారు. కర్నూలు నగరంలో సుందరయ్య సర్కిల్, పూల బజార్, ఉస్మానియా కళాశాల, శ్రీరామ టాకీస్‌ల వద్ద మాత్రమే గోలి సోడా దొరుకుతుంది. కాలానుగుణంగా వచ్చిన మార్పులలో భాగంగా సోడా, లెమన్లను కష్టపడకుండా మిషన్లను తయారు చేశారు. ఆ మిషన్ ద్వారా కొళాయి తిప్పి గ్లాసుల్లో నింపి ఇస్తున్నారు. లెమన్, సోడా ఏది కావాలన్నా రూ. పది ,నిమ్మకాయ సోడా రూ.15, నన్నారి రూ.20 అమ్ముతున్నారు.

గోలి సోడా ఏ నా జీవనం

- శివగంగ కూల్ డ్రింక్స్ యజమాని అశోక్



సుందరయ్య సర్కిల్లో ఉన్న గోలి సోడా దుకాణం యజమాని అశోక్ ప్రజాశక్తితో మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా గోలి సోడా అమ్మతూ జీవనం సాగిస్తున్నాను. వర్షాకాలంలో కూడా ఇదే పని చేస్తున్నాను. వేసవిలో రోజుకు రూ.వెయ్యి నుండి రూ.1500 వ్యాపారం జరుగుతుంది. హోల్‌సేల్‌గా నిమ్మకాయలు తెచ్చుకుంటే ఒక్కో నిమ్మకాయ ప్రస్తుతం రూ.ఏడు పలుకుతుంది. గ్యాస్ సిలిండర్ రూ.500 తెచ్చుకొని గ్యాస్ నింపి గోలి సోడా అమ్ముకుంటున్నాను. నాకు నలుగురు పిల్లలు నేను నా భార్య కలిసి ఈ పని చేసుకుంటూ ఉంటాం. నలుగురు పిల్లలు కుటుంబాన్ని పోషించుకుంటూ పిల్లలను చదివించుకుంటున్నారు. ఆధార్ ఆధారంగా భారత్ పే ద్వారా రూ.ఐదు లక్షల రుణం తీసుకున్నాను. ఆ డబ్బులతో స్థలం కొన్నాను. ప్రతినెల రూ.25 వేల చొప్పున రెండు సంవత్సరాలు కంతులు కడుతున్నాను. దీనిని నమ్ముకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా జీవనం సాగిస్తున్నాను.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక శ్రద్ధ

- అందరూ పాస్ అయ్యేలా క్లాసులు - ఇంటి దగ్గర కూడా చదివేలా చర్యలు

ప్రజాశక్తి - హాలహర్వి



విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులపై విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అందరూ పాస్ అయ్యేలా క్లాసులు నిర్వహిస్తున్నారు. ఇంటి దగ్గర కూడా చదివేలా చర్యలు చేపట్టారు. హాలహర్వి మండలంలో 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆ పాఠశాలల నుంచి ఈ ఏడాది 432 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. విద్యార్థులందరూ పాస్ అయ్యేలా ఉదయం, సాయంత్రం స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారు. సి, డి గ్రేడ్ విద్యార్థులపై శ్రద్ధ పెడుతున్నారు. స్లిప్ టెస్టులు, యూనిట్ టెస్టులు పెట్టి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నారు. ప్రతి సబ్జెక్ట్ టీచర్ విద్యార్థులకు దగ్గరుండి విద్యాబోధన చేస్తున్నారు. ఇంటికి వెళ్లిన తర్వాత నైట్ విజన్ క్లాసెస్ చెప్పడం, తల్లిదండ్రులకు ఫోన్ చేసి మరి అడిగి తెలుసుకోవడం, ఇంటిదగ్గర టీవీలు చూడకుండా తల్లిదండ్రులకు చెప్పడం వంటివి చర్యలు తీసుకుంటున్నారు.

మూడు కేటగిరీలుగా విభజించి



- ఈరన్న, హాలహర్వి ఎంఇఒ.

విద్యా సంవత్సరం ప్రారంభం నుండే ఓ ప్రణాళిక ప్రకారం వెళుతున్నాం. ఈ ఏడాది మరింత ఉత్తీర్ణత సాధించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నాం. విద్యార్థులను మూడు కేటగిరీలుగా విభజించి పూర్తిగా డల్‌గా ఉన్న విద్యార్థులు పాస్ అయ్యేలాగా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది. స్టడీ అవర్స్ పెంచడం, రివిజన్ టెస్ట్‌లు నిర్వహించడంతో పాటు సబ్జెక్టు ఉపాధ్యాయులకు ఓరియంటల్ ప్రోగ్రాం నిర్వహించాం.

విద్యార్థులకు ప్రత్యేక తరగతులు



- వెంకట రమణ, హాలహర్వి జడ్‌పిహెచ్‌ఎస్ హెచ్‌ఎం.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతులను ఉదయము సాయంకాలం వేళల్లో అక్టోబర్ మాసం నుండి నిర్వహిస్తున్నాం. ప్రతి రెండవ శనివారము, ఆదివారములలో కూడా సబ్జెక్టుల వారీగా టైం టేబుల్ వేసుకొని పోర్షన్స్ కంప్లీట్ చేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రత్యేకించి సి, డి గ్రేడ్‌కు చెందిన విద్యార్థులకు సబ్జెక్టుల మెటీరియల్ తయారు చేసుకొని సంసిద్ధం చేయడం జరిగింది.

ఆరోగ్యంపై కూడా శ్రద్ధ



- ఎస్‌విఎన్ స్వామి, నిట్రవట్టి జడ్‌పిహెచ్‌ఎస్ హెచ్‌ఎం.

పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకున్నాం. ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల ఆరోగ్యంపై కూడా శ్రద్ధ తీసుకుంటూ సాయంత్రం స్నాక్స్ కూడా అందిస్తున్నాం. ప్రభుత్వం అందించిన విజయ దీపిక మెటీరియల్‌ను ఇచ్చి రోజూ ప్రాక్టీస్ చేయిస్తున్నాం. సి, డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

మోటివేషనల్ క్లాసులు నిర్వహించాం



- పద్మావతి, కెజిబివి ఎస్ఒ.

ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. సి, డి గ్రేడ్ విద్యార్థులపై ఎక్కువ శ్రద్ధ పెడుతున్నాం. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. మోటివేషనల్ క్లాసులు నిర్వహించి విద్యార్థుల్లో ఉత్సాహం పెంచాం. ప్రతి సబ్జెక్ట్ టీచర విద్యార్థులకు అర్థమయ్యేలా దగ్గరుండి వివరించి చెబుతున్నారు.

5న 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

- సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహించే ధర్నాలో రైతులు, కార్మికులు, కర్షకులు లక్షలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. గురువారం సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్ భాషా హోటల్ నుండి చెన్నమ్మ సర్కిల్ వరకు కార్మికులు ర్యాలీని జి ఏసు అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్.సాయి బాబా, ఉపాధ్యక్షులు కె .సుధాకరప్ప మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడా పెట్టుబడిదారుల లాభాల కోసం రైతు కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చి సామాన్య ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు మోపుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతుందని పని దినాలు తగ్గించి బడ్జెట్లో నిధులు తగ్గించిన నరేంద్ర మోడీ మోసం చేస్తున్నారని విమర్శించారు. రైతులు కార్మికులు కర్షకులు చేస్తున్న మహాధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కె .గోవిందు, కె.అయ్యన్న, చింతకాయల రవి, ఎస్.మధు, కె.మహేష్, అచ్చన్న, భూషణం, హమాలీ పాలిష్ ఒంటెద్దు బండ్ల కార్మికులు పాల్గొన్నారు.



ర్యాలీనుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

బాలుడు మిస్సింగ్ కేసులో ముగ్గురు అరెస్టు

- తల్లికి బాలుని అప్పగింత - కేసును ఛేదించిన 4వ పట్టణ పోలీసులు - కర్నూలు డీఎస్పీ మహేష్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కిడ్నాప్ అయిన బాలుడి కేసులో మిస్టరీని ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్టు చేశామని కర్నూలు డిఎస్‌పి కెవి.మహేష్ అన్నారు. గురువారం కర్నూలు నాలుగో పట్టణం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన వివరాల ప్రకారం...ఈనెల 24న సాయింత్రం శరీన్‌నగర్‌కు చెందిన కోతిలలిత తన ఇద్దరు కుమారులు ప్రశాంత్ కుమార్, ఎకె.ప్రవీణ్‌ను తీసుకుని అదే వీధికి చెందిన కేదాసు లక్ష్మీనారాయణమ్మతో కలిసి కల్లూరు లోని చౌడేశ్వరి దేవి జాతరకు వెళ్లారు. లక్ష్మీనారాయణమ్మ తనకు దాహంగా ఉంది నీళ్లు తెమ్మనగా లలితను కోరగా తన చిన్న కుమారుడు ప్రవీణ్‌ను ఆమెతో ఉంచి నీళ్లు తేవడానికి వెళ్లింది. నీళ్లు తీసుకొని తిరిగి వచ్చిన లలిత తన చిన్న కుమారుడు ఏదని అడగగా మీరు వెళ్లిన వెంటనే మీ వెనకే ప్రవీణ్ వచ్చాడని లక్ష్మీనారాయణమ్మ బదులిచ్చింది. దీంతో లలిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమానం వచ్చిన పోలీసులు గురువారం కర్నూలు ఐటిసి వద్ద నారాయణమ్మను అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం బయటపెట్టింది. నారాయణమ్మ తన చెల్లెలైన ఎమ్మిగనూరులో నివాసం ఉంటున్న మునీశ్వరి ఆమె భర్త నాగార్జునలకు అప్పగించాను. వారికి పిల్లలు లేని కారణంగానే ఈ పనికి పూనుకున్నానని అసలు విషయం చెప్పింది. ఈ మేరకు లక్ష్మీనారాయణమ్మ, మునీశ్వరి, నాగార్జునలను పోలీసులను అరెస్టు చేశారు. బాలుడిని తల్లికి అప్పగించామని పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐ రామయ్య, హెడ్ కానిస్టేబుల్ షాకీర్, ఖాద్రి, ఆర్‌కె. నాయక్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మహేష్

సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్



కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణానికి కోడుమూరు ఎమ్మెల్యే జలదొడ్డి సుధాకర్ మండల ఎంపిపి వాసు వెంకటేశ్వరమ్మ సర్పంచి విద్యాసాగర్ తో కలిసి భూమిపూజను నిర్వహించారు. రూ.50 లక్షలతో ఎంపీ నిధులనుంచి ఈ పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు పనుల్లో నాణ్యతను పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పెద్దటేకూరు గ్రామానికి చెందిన యువకుడు బెస్త శివకుమార్ (21) ఈనెల 24న కడుపు నొప్పి తట్టుకోలేక తన ఇంటి పైన పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పురుగుల మందు తాగి వాంతులు చేసుకుంటుండగా గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కర్నూలు పెద్ద ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మతిచెందాడని ఉలిందకొండ ఎస్ఐ నల్లప్ప తెలిపారు. పెద్దటేకూరు గ్రామానికి చెందిన బెస్త మహేష్‌కు ఇద్దరు కుమారులు ఒక కూతురు సంతానం. పెద్ద కుమారుడు బెస్త శివకుమార్ ఇంటర్మీడియట్ వరకు చదువుకుని ప్రస్తుతం డోన్‌లో మెకానికల్ పనులు చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. ఉలిందకొండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ చంద్రశేఖర్‌రెడ్డి

గోకులపాడులో బండ లాగుడు పోటీలు

ప్రజాశక్తి-క్రిష్ణగిరి

మండలం పరిధిలోని టి.గోకులపాడులో గ్రామంలో శ్రీరామ నవమి పండగ ఉత్సవాలలో భాగంగా గురువారం బండలాగుడు పోటీలు రసవత్తంగా జరిగాయి. ఈ పోటీలను క్రిష్ణగిరి మండల ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలలో మొదటి విజేత వృషబాలకు రూ.40 వేల నగదును కోడుమూరు మండలం వలుకూరు గ్రామ తిరుమలేష్‌కు అందజేశారు. 2వ విజేతకు రూ.30 వేలు బేతంచర్ల మండలం మేకల వెంకటరాముడుకు అందజేశారు. 3వ విజేతకు రూ.20 వేలు గడివేముల మండలం పెసరవయి గ్రామం సహీద్ కలం బాషకు అందజేశారు. 4 వ విజేతకు రూ.10 వేలు ప్యాపిలి మండలం పిఆర్ పల్లి గ్రామం చిన్న నాగన్న కు అందజేశారు. 5 వ విజేతకు రూ 5 వేలు నగదును అనంతపురం జిల్లా కుందనూరు చెన్నప్పకు గ్రామ పెద్దలు, దాతలు అందజేశారు.

'టోల్' పన్ను పెంపును ఉపసంహరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

దేశంలోని టోల్ ప్లాజాల ద్వారా వెళ్లే అన్ని రకాల వాహనాలపై ఏప్రెల్ 1 నుంచి టోల్ పన్ను పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని ఎపిపిటిడి (ఆర్టీసీ) స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్.సత్యరాజు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ పెంపు వల్ల ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఆర్టీసీలపై భారం పడి ఇంకా నష్టాలలోకి నెట్టబడతాయన్నారు. వాస్తవంగా రహదారుల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతి లీటర్ పెట్రోల్ పైన రూ.ఐదు , ప్రతి లీటరు డీజిల్ పైన రూ.2లు అదనంగా వసూలు చేస్తున్నారన్నారు. 2017-18 బడ్జెట్ కాలం నుండి మోడీ ప్రభుత్వం దీన్ని "రోడ్డు , మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్ "గా మార్చేసింది. డీజిల్ కొనుగోలుపై కోట్లాది రూపాయలను ఆర్టీసీలు సెస్ రూపంలో కేంద్రానికి చెల్లిస్తున్నాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే సుమారు 1000 టోల్ ప్లాజాల ద్వారా రూ.34,778 కోట్లు కూడా వసూలు చేసింది. మౌలిక వసతుల అభివృద్ధి చెస్ వసూలు చేసిన తర్వాత మరల తిరిగి టోల్ పన్నును వసూలు చేయడం అన్యాయమన్నారు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే చాలా టోల్ ప్లాజా లు వారి నిర్ణీత గడువు కాలం దాటినా ఇంకా టోల్ పన్నును వసూలు చేస్తూనే ఉన్నాయి. అదేవిధంగా ప్రభుత్వం (నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాబిఎన్ హెచ్ఎఐ) టోల్ చార్జీలను ప్రతి సంవత్సరము పెంచుతూనే ఉన్నది. ప్రస్తుతం తిరిగి ఎన్ హెచ్ఎఐ ఇప్పటికే ఏప్రెల్ నుండి టోల్ చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ చర్య ఆర్టీసీలకు ప్రజలకు ఆర్థికంగా నష్టదాయకమన్నారు. కేంద్ర ప్రభుత్వం టోల్ పన్ను పెంచే ప్రతిపాదిత నిర్ణయాన్ని తక్షణం విరమించుకోవాలని ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ కోరింది.

వైభవంగా సీతారాముల కళ్యాణం



ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు అర్బన్ 32వ వార్డులో శ్రీ పంచముఖి ఆంజనేయస్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం ఆలయ కమిటీ అధ్యక్షులు చిలుకూరు సత్య వీర ప్రతాప్ ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు. వేద పండితుల మంత్రోచ్చరణలతో నిర్వహించిన సీతారాముల కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీ సీతా రాముల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో తీసుకువెళ్లి గ్రామోత్సవం నిర్వహించారు. పాటలతో భక్తులను అలరించారు.

సూర్యనారాయణ స్వామి ఆలయంలో

కర్నూలు అగ్రికల్చర్ : శ్రీరామ నవమి పురస్కరించుకుని నగరంలోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో గురువారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ మేనేజింగ్ ట్రస్టీ రామకృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా సీతారాముల కల్యాణాన్ని గణపతి సచ్చిదానంద స్వామి ఆశిస్సులతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కల్యాణాన్ని పండితులు అశోక్ కుమార ఆచార్యులు నిర్వహిస్తున్నారని, అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి పంచామృతం అభిషేకంతో పూజలు ప్రారంభమయ్యాయి. తలంబ్రాలకు ఎపిఎస్ఐడిసి డిఇ కేశవయ్య, విజయలక్ష్మి దంపతులు కూర్చుని కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు, ట్రస్టీ సభ్యులు పాల్గొన్నారు.

సి బెళగల్ : మండలంలో సింగవరం, కొత్తకోట, ముడుమాల, పల్లదొడ్డి, సంఘాల, బెళగల్, మారందొడ్డి, బురాన్ దొడ్డి, గొల్లలదొడ్డి గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ పెద్దలు పాల్గొని ప్రభోత్సవం, ఉత్సవ పల్లకీలు ఊరేగింపుగా శ్రీరాముల కళ్యాణం చేపట్టి వేడుకగా చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కర్నూలు సూర్య దేవాలయంలో సీతారామ కళ్యాణం

గూడూరులో శ్రీరామ నవమి వేడుకలు



తుగ్గలి : తుగ్గలి, రాంపల్లి తదితర గ్రామాలతో పాటు గ్రామాలలో సీతారాముల కళ్యాణ, రథోత్సవం ఘనంగా జరిగింది. మండల కేంద్రమైన తుగ్గలిలో ఉదయం ప్రతాపరెడ్డి ఇంటి నుండి కలశం బయలుదేరి స్వామివారికి సమర్పించారు. నాగేంద్ర దంపతులు కళ్యాణో త్సవంలో పాల్గొ న్నారు. సాయంత్రం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో రథోత్సవం నిర్వహించారు. సర్పంచి రామాంజనేయులు పాల్గొన్నారు.

గూడూరు: గూడూరులో శ్రీ సీతా రాముడు దేవాలయంలో కళ్యాణ వైభవంగా నిర్వహించారు. మాజీ జడ్‌పిటిసి వెంకటేశ్వర్లు ఆయన సతీమణి ఆధ్వర్యంలో కల్యాణం వైభవంగా జరిగింది.



ఆర్‌టిసి బస్టాండులో వడపప్పు, పులిహోర పంపిణీ

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు బస్టాండులో వేంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గురువారంకర్నూలు ప్రాంతీయ అధికారి టేకి వెంకటరామం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనికోరారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రయాణీకులకు వడపప్పు, పానకం అందించారు. ఈ కార్యక్రమంలో డిసిటి ఎం.వెంకట రమణ, స్టేషన్ మేనేజర్ పోలయ్య, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని ప్రకాష్ నగర్ 48వ వార్డులో ఉన్న మస్జీద్-ఎ- గఫురియ మస్జీద్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ గురువారం పాల్గొని మస్జీద్ పెద్దలతో కలిసి దువా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఖాలీద్, కాంట్రాక్టర్ జిలన్, ఖాదర్ భాయ్, మౌలానా మన్సూర్, హకీమ్‌భాయ్, రియాజ్‌బాబా, నసీర్, వాసీమ్, ఫయాజ్, గఫార్‌ఖాన్, షాకత్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి-సి బెళగల్ : మండలంలోని మారందొడ్డిలో వైసిపి కోడుమూరు ఇంచార్జి కోట్ల హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బండలాగుడు పోటీలకు ప్రారంభించనున్నట్లు గ్రామపెద్దలు పేర్కొన్నారు. మొదటి బహుమతిని కోట్ల హర్ష రూ.30,000, ద్వితీయ బహుమతిని కృష్ణ, చిత్తమయ్య రూ.20,000, తృతీయ బహుమతిని మధు రూ.15,000, నాల్గో బహుమతిని రంగప్రసాద్ రూ.10,000, ఇదో, ఆరు రూ.5000, 3000 లను పెద్ద వెంకటేష్ లు ప్రకటించారని పేర్కొన్నారు. అలాగే బండి గిరక, కుర్చీ ముగ్గుల పోటీలు, ఆరటి పళ్ళ, గుండు పందెం పోటీలను నిర్వహిస్తున్నామని శనివారం అందరూ ఆహ్వానితులేనని తెలిపారు.

చలివేంద్రాలను ఏర్పాటు చేయండి

- అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజల విజ్ఞప్తి

- మండు వేసవిలో కూడా బస్టాండ్ దగ్గర తాగునీరు కరువు

ప్రజాశక్తి - చిప్పగిరి



చిప్పగిరిలోని బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని 16 గ్రామాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం చిప్పగిరికి వస్తుంటారు. వేసవి కాలం మొదలైనా చిప్పగిరి బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాలను ఏర్పాటు చేయలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా, అధికారులతో పనులు పడినా చిప్పగిరికి రావాల్సిందే. ఇక్కడ పనులు ముగించుకొని స్థానిక బస్టాండ్ దగ్గరకు వచ్చినా ఇక్కడ తాగడానికి నీరు దొరకడం లేదు. గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులు మధ్యాహ్నం సమయంలో తాగునీటి కోసం హోటళ్లు, కూల్ డ్రింక్ షాపులను ఆశ్రయిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే స్థానిక బస్టాండ్ సర్కిల్‌లో చలివేంద్రాలను ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

ఖాకీ సరసాలు...

- బాధితురాలితో ప్రేమాయణం... - ఆడియో లీక్‌తో కలకలం...

ప్రజాశక్తి-ఆలూరు



ఆలూరు పోలీసు స్టేషన్

ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు, న్యాయం కోసం వచ్చిన బాధితురాలిని లోబరచుకొని ప్రేమాయణం కొనసాగిస్తున్న ఆడియో లీక్ కావడం కలకలం రేపింది. కుటుంబ కలహాల కారణంగా పట్టణంలోని ఓ వివాహిత పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించారు. బాధితురాలి సమస్య పూర్వాపరాలను తెలుసుకున్న పోలీసు ఆమెను మాయమాటలతో లోబర్చుకున్నారు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబ యజమాని ఆమెను మందలించినట్లు తెలిసింది. అయినా చడీచప్పుడు కాకుండా బాధితురాలు ఫోన్‌లో పోలీసుతో మాట్లాడిన ఆడియో ఇటీవల వెలుగులోకి వచ్చింది. బాధితుల కష్టాలను తీర్చాల్సిన పోలీసులు వారి బాధలను తమకు అనుకూలంగా మలచుకొని దుశ్చర్యలకు పాల్పడటం దారుణం. పోలీసులే నయవంచకులుగా మారితే సమాజంలో ప్రజల కష్టాలను ఎవరికి చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి సంఘటనలే పోలీసు వ్యవస్థకు మాయని మచ్చగా మారుతున్నాయి.

'పది' విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ బీసీ బాలుర వసతి గృహంలోని పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు గంగాధర్, చెన్నయ్యలు గురువారం పరీక్ష ప్యాడ్, పెన్ను, పెన్సిల్, స్కేల్, షార్ప్‌నర్, ఎరేజర్ పంపిణీ చేశారు. స్కూల్ కమిటీ ఛైర్మన్ వెంకప్ప, వసతి గృహ సంక్షేమ అధికారి మాదప్ప, ట్యూటర్ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

2న వాల్మీకుల చలో కర్నూలు : విఆర్‌పిఎస్

ప్రజాశక్తి - దేవనకొండ

ఏప్రిల్ 2న వాల్మీకుల 'చలో కర్నూలు'ను జయప్రదం చేయాలని విఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ కోరారు. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో వాల్మీకులతో కలిసి 'చలో కర్నూలు' వాల్మీకుల మహా ప్రదర్శన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని విఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అలుపెరగని ఉద్యమాలు చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో వాల్మీకులకు ఇచ్చిన హామీ మేరకు ఈనెల 24న వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏప్రిల్ 2న కర్నూలు జిల్లా పరిషత్ ప్రాంగణం నుంచి గౌరీ గోపాల్ హాస్పిటల్ ముందున్న వాల్మీకి మహర్షి విగ్రహం వరకు మహా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామన్నారు. విఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కప్పట్రాళ్ల మల్లికార్జున, విఆర్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రామ్ భీం నాయుడు, జడ్‌పిటిసి రామకృష్ణ, విఆర్‌పిఎస్ మండల నాయకులు కందనాతి రంగన్న, మాజీ సర్పంచి వెంకటేశ్వర్లు,



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

లోకేష్ పాదయాత్ర వల్ల టిడిపికి ఒరిగేదేమీ లేదు

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి - మంత్రాలయం

నారా లోకేష్ పాదయాత్ర వల్ల టిడిపికి ఒరిగేదేమీ లేదని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. గురువారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై ఆయన మంత్రాలయానికి వచ్చారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహమూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులను కలుసుకున్నారు. శ్రీ మఠంలో జరిగిన పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆహ్వానం పంపామని పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి జయరాం మాట్లాడారు. పాదయాత్ర అంటే రాజశేఖర్ రెడ్డి కుటుంబానికే చెల్లు అని కొనియాడారు. చంద్రబాబు పాలనలో సంతలో పశువులను కొనుగోలు చేసినట్లు ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలో తనకు మళ్లీ స్థానం కల్పించాలని పండితుల సూచనల మేరకు రాఘవేంద్రస్వామిని దర్శించుకొని వేడుకున్నట్లు పేర్కొన్నారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో మంత్రి హోదాలో తొలిసారిగా రావడంతో శ్రీమఠం ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. సిఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికి తగిన భద్రత కల్పించారు.



పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం



కృష్ణమూర్తిని అభినందిస్తున్న సభ్యులు

జిల్లా డాక్టర్స్ వింగ్ అధ్యక్షులుగా కృష్ణమూర్తి

ప్రజాశక్తి - ఆదోని

కర్నూలు జిల్లా డాక్టర్స్ వింగ్ అధ్యక్షులుగా కృష్ణమూర్తి యాదవ్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో కృష్ణమూర్తి ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సాయి కృష్ణ 'ఐ' హాస్పిటల్ అధినేత కృష్ణమూర్తి యాదవ్ నామమాత్రపు ఫీజు తీసుకుంటూ నిరుపేదలకు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తిని ప్రోత్సహించి ముందుకు పంపిస్తే ఆ సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందన్నారు. తనపై నమ్మకముంచి ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యేకు, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్‌కు కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే గెలుపుకు తన వంతు కృషి చేస్తానన్నారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, మురళీ రెడ్డి, కామాక్షి తిమ్మప్ప, మూర్తి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా అంజనప్ప

ప్రజాశక్తి - ఆదోని



అంజనప్పను సన్మానిస్తున్న సభ్యులు

ఆదోని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన న్యాయవాది డాక్టర్ అంజనప్పను ఆది భారతీయ సామాజిక సేవా సమితి సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. పట్టణంలోని సమితి కార్యాలయంలో అమర్‌నాథ్ అధ్యక్షతన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ బాలస్వామి మాట్లాడారు. అన్యాయానికి గురైన పేదల సమస్యలకు సలహాలు ఇచ్చి న్యాయం చేకూర్చే విషయంలో అంజనప్ప సిద్ధహస్తులని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు గోపాల్ మాట్లాడుతూ... కక్షిదారులను పీడించే వ్యవస్థలో సేవా దృక్పథంతో అంజనప్ప పనిచేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. పేదరికంలో జన్మించిన అంజనప్ప ఎన్నో కష్టాలు అనుభవించి ఉన్నత చదువులు చదివి న్యాయవాదిగా, కళాశాల ప్రిన్సిపల్‌గా చేసిన సేవలను వక్తలు ప్రశంసించారు. ప్రేమ్ కుమార్, జగన్నాథం, తిప్పన్న, మహాదేవప్ప, ఆవుల బసప్ప, అర్లప్ప, ఈరన్న, నర్సప్ప, అర్చన, సోము పాల్గొన్నారు.

జనసేన నాయకుల అక్రమ అరెస్టుకు నిరసన

ప్రజాశక్తి - ఆదోని

చిందేపల్లిలో జనసేన నాయకులు అక్రమ అరెస్టుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఎం.తాహేర్ వలీ, రేణు వర్మ, మహేష్ యాదవ్, పులి రాజు మాట్లాడారు. దాదాపు 17 గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని కట్టిన గోడను తొలగించాలని దీక్ష చేపట్టిన జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వినుత కోటపై అక్రమ కేసులు పెట్టడం అమానుషమన్నారు. రోడ్డుకు అడ్డంగా కట్టిన గోడను వెంటనే తొలగించి 17 గ్రామాల ప్రజలకు రహదారి సమస్యను పరిష్కరించాలని కోరారు. జనసేన నాయకులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు గాజుల రాజశేఖర్, ప్రకాష్, శ్యామ్, నెల్లిబండ రాజశేఖర్, చిరుత రాజశేఖర్, జయరాం, అయ్యప్ప, ఉరుకుంద, విజయ్, రాకేష్, మంచాల రాజు, భీమయ్య, వీరేష్, సత్యం, నరసన్న పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

యూనిఫైడ్ సర్వీస్ రూల్స్‌లో సవరణ చేయాలి : ఎస్‌టియు

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ ఉపాధ్యాయుల యూనిఫైడ్ సర్వీస్ రూల్స్‌లో సవరణలు చేయాలని ఎస్‌టియు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సి.నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఉపాధ్యాయుల యూనిఫైడ్ సర్వీస్ డ్రాఫ్ట్ రూల్స్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, బదిలీల్లో ఉపాధ్యాయులు కార్పొరేషన్, మున్సిపాలిటీని కోరుకునే స్వేచ్ఛ కల్పించాలని కోరారు. ప్రత్యేక ఎంఇఒ, డిప్యూటీ డిఇఒ పోస్టులు మంజూరు చేయాలని, పండిత పదోన్నతుల్లో ఎంఎ వారికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో మున్సిపల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఒకే రూల్స్ ఉండే విధంగా సవరణ జరగాలని, జిఒ 939 ప్రకారం జూనియర్ లెక్చరర్ల పోస్టులు, పదోన్నతుల్లో మున్సిపాలిటీ ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాఠశాలల్లో బోధనేతర సిబ్బందిని ఇవ్వాలని, పదోన్నతుల్లో ప్రధానోపాధ్యాయుల పరిధి పెంచాలని కోరారు. నూతన విద్యా విధానానికి పట్టణ ప్రాంతాల్లో మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్‌టియు నాయకులు లోక్య నాయక్, వీరచంద్ర యాదవ్, ఉరుకుందప్ప, ప్రహ్లాద, సుధాకర్, జాన్ విక్టర్, రాజా సతీష్, కల్యాణి, అపర్ణ, శ్వేత బాయి, పరిమళ, సువేదమ్మ, సువర్ణ, ముంతాజ్ బేగం పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి - హోళగుంద

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని సులువాయి గ్రామంలో శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. సీతారాముల కల్యాణోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. దేవస్థాన ఆలయ అర్చకులు వైష్ణవ రంగస్వామి మాట్లాడుతూ... శ్రీరామనవమి సందర్భంగా జరిగే అన్ని కార్యక్రమాలను వైభవంగా నిర్వహించినటఉల తెలిపారు. ఆంజనేయ స్వామి రథోత్సవం ఊరేగించారు.

అంతర్ రాష్ట్ర కబడ్డీ విజేత గోనెగండ్ల

ప్రజాశక్తి - దేవనకొండ

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని గుండ్లకొండ గ్రామంలో గురువారం అంతర్ రాష్ట్ర హోమ్ నీడ్స్ కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 32 జట్లు పాల్గొన్నాయి. మొదటి బహుమతి గోనెగండ్ల జట్టుకు రూ.30 వేలను దాత చిన్న బాపూజీ బ్రదర్స్, రెండో బహుమతి గుంతకల్ జట్టుకు రూ.20 వేలు దాత గొల్ల రంగడు, మూడో బహుమతి చనుగొండ్ల జట్టుకు రూ.10 వేలు దాత సంజీవ్ కుమార్ బ్రదర్స్, నాలుగో బహుమతి నునసరాళ్ల జట్టుకు సంజీవ్ కుమార్ బ్రదర్స్ అందజేశారు. ఈ బహుమతులను ఎస్‌ఐ భూపాలుడు చేతులమీదుగా అందజేశారు. సర్పంచి షేక్ ఖాసింబీ, వైసిపి నాయకులు ఎంకె.కొట్టాల గఫూర్ పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి

- సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ఏప్రిల్ 5న చేపట్టే 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. గురువారం పెద్దకడబూరు బస్టాండ్ ప్రాంగణం నుంచి సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ బస్టాండ్ నుంచి తహశీల్దార్ కార్యాలయం, లక్ష్మి పేట వరకు సాగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఈ.తిక్కన గౌడ్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.పరమేష్, సిఐటియు నాయకులు దేవదాసు మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్టం కలిగించే విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. కార్మిక, ఉద్యోగ, రైతు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 5న చేపట్టే 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలని కోరారు.



పెద్దకడబూరులో మాట్లాడుతున్న నాయకులు

దేవనకొండ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న చేపట్టే 'చలో ఢిల్లీ'లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.కోటకొండ సూరి కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు వ్యతిరేక విధానాలతో వారి భూములను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే నల్ల వ్యవసాయ చట్టాలను కార్మిక మద్దతుతో రైతు సంఘాలు పోరాడి రద్దు చేయించుకున్నాయని తెలిపారు.



కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లకు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు పార్లమెంట్‌లో రాష్ట్రంలోని పాలకపక్ష వైసిపి, ప్రతిపక్ష టిడిపి ఎంపీలు మద్దతు ఇవ్వడం దారుణమన్నారు. రైతులు వాడే ఎరువులు, మందుల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, నష్టపోయిన ప్రతి పంటకూ ఇన్స్యూరెన్స్, పేద మధ్య తరగతి రైతుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని కోరారు.

నేడు కలెక్టరేట్ ముట్టడి

- జయప్రదం చేయండి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ఈనెల 31న చేపట్టే 'కలెక్టరేట్ ముట్టడి'ని జయప్రదం చేయాలని ఎంఎస్‌పి మండల కన్వీనర్ సామ్యేల్ కోరారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ ఆదేశాల మేరకు 'కలెక్టరేట్ ముట్టడి' చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని దళితులు, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు జయప్రదం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరిని వీడాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఏప్రిల్ 3న విజయవాడలోని బిజెపి కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 4న విజయవాడ, హైదరాబాద్ జాతీయ రహదారిని దిగ్బంధిస్తున్నట్లు చెప్పారు. కో కన్వీనర్లు ఈరన్న, ప్రకాష్, నరసింహులు, ములిగేరి ఈరన్న పాల్గొన్నారు.

సెలవుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఆర్‌పిఎస్‌ఎఫ్ నాయకులు



నిరసన తెలియజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

సెలవు దినాల్లో కూడా తరగతులు నిర్వహించే ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఆర్‌పిఎస్‌ఎఫ్ డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర నాయకులు నవీన్ కుమార్, బాలు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తూ ప్రభుత్వ సెలవుల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే ఎంఇఒ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. డివిజన్ నాయకులు వీర నాగేంద్ర, ప్రవీణ్, శివ, రాజేష్ పాల్గొన్నారు.

హాల్విలో పథకం ప్రకారం హత్య...

- సిఐ ఎరీషావలీ

ప్రజాశక్తి కౌతాళం

కౌతాళం పోలీసు స్టేషన్ పరిధిలోని హాల్వి గ్రామంలో బుధవారం రాత్రి హుస్సేన్ బాషా హత్య ఒక పథకం ప్రకారం జరిగిందని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. గురువారం కోసిగి సిఐ ఎరీషావలీ, పెద్దకడబూరు ఎస్‌ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడు హుస్సేన్ బాషాతోపాటు పింజరి రాజా రాత్రి తిరిగి వస్తున్న సమయంలో వల్లూరు క్రాస్ వద్ద కిచెన్ ఫర్టిలైజర్ పక్కన నుంచి చీకట్లో వచ్చి కళ్లలో కారంపొడి వేసినట్లు గుర్తించారు. అనంతరం గుర్తు తెలియని వ్యక్తులు మారణాయుధులతో హుస్సేన్ బాషాపై దాడి చేసి హత్యకు పాల్పడ్డారని తెలిపారు. పింజరి రాజా అలియాస్ గురుక గ్రామంలో పరుగెత్తి కొంత మందిని పిలుచుకుని వచ్చేలోపు రక్తపు మడుగులో ఉన్న హుస్సేన్ బాషాను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారని చెప్పారు. మార్గమధ్యంలోని మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన పరిసరాల్లో పడి ఉన్న చెప్పులు, టవల్, చిన్న స్టీల్ బకెట్‌లో ఉన్న వైర్ బ్యాగ్ వస్తువులను సేకరించి భద్రపరిచారు.

మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు

మృతుడు హుస్సేన్ బాషా వన్నూర్‌బీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ఎరీషావలీ, కౌతాళం ఎస్‌ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. హుస్సేన్ బాషాకు హాల్విలోని మౌలాలి దర్గా మసీదుకు సంబంధించిన స్థలం విషయంలో లక్ష్మీనారాయణ కుమారులు రవి, నరేష్, రాజశేఖర్‌తో వివాదం ఉందన్నారు. ఈ వివాదం కేసు కోర్టులో ఉందని తెలిపారు. వారిపై అనుమానం వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఇతరులు ఎవరైనా ఈ హత్యకు పాల్పడి ఉండవచ్చని పేర్కొన్నారు. కేసును పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి, ఈ హత్యకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదుల్లో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కోణంతోపాటు ప్రత్యేక బృందాలతో అనేక కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. అనుమానిత వ్యక్తులతో పాటు ఫోన్ కాల్స్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేసి త్వరలోనే పట్టుకుంటామన్నారు. హాల్విలో ఎలాంటి సంఘటనలూ చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు



పోలీసు స్టేషన్ ఎదుట బైఠాయించిన ముస్లింలు

మసీదు భూమిని స్వాధీనం చేసుకోవాలి

- జామియా మసీదులో ముల్లా వారి దౌర్జన్యాలు

- పోలీసు స్టేషన్ ఎదుట ముస్లింల బైఠాయింపు

ప్రజాశక్తి - పెద్దకడబూరు

జామియా మసీదు 72 ఎకరాల భూమిని వక్ఫ్ బోర్డు అధికారులు స్వాధీనం చేసుకోవాలని ముస్లింలు కోరారు. జామియా మసీదులో ముల్లా వారు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మసీదులో పెత్తనం చలాయిస్తున్న ముల్లా వారి అక్రమాలను అరికట్టాలని కోరారు. గురువారం వారు స్థానిక పోలీసు స్టేషన్ ఎదురుగా బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెద్దకడబూరులో జామియా మసీదును సుమారు 80 ఏళ్ల క్రితమే నిర్మించినట్లు తెలిపారు. జామియా మసీదుకు సంబంధించి సుమారు 72 ఎకరాల భూమి ఉందని చెప్పారు. గ్రామంలో సుమారు 300ల కుటుంబాలకు పైగా ముస్లింలు ఉన్నామని తెలిపారు. ఈ మసీదుకు సంబంధించిన 72 ఎకరాల భూమిని కేవలం 10 ఇళ్లకు సంబంధించిన ముల్లా వారు మాత్రమే అనుభవిస్తున్నారని చెప్పారు. ఆ భూమిని ముల్లా వారు దోచుకుంటూ మసీదు సమస్యలను పరిష్కరించడం లేదని తెలిపారు. మసీదుకు సంబంధించిన ఇమామ్ సాబ్‌కు కేవలం రూ.5 వేలు జీతం ఇస్తుండడం సిగ్గుచేటన్నారు. జామియా మసీదులో నమాజ్ చదివిస్తున్న ఇమాంలకు, మొజాన్ సాబ్‌లకు జీతాలు సరిపోవడం లేదని తెలిపారు. చాలా సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కలెక్టర్, జిల్లా వక్ఫ్ బోర్డు అధికారులు స్పందించి గ్రామంలోని జామియా మసీదును అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు. మసీదుకు సంబంధించిన 72 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని ముల్లా వారి కమిటీని రద్దు చేయాలని తెలిపారు.

అంబేద్కర్ జయంత్యుత్సవ కమిటీ ఛైర్మన్‌గా కృష్ణ ఎన్నిక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



ఎన్నికైన నూతన కమిటీ

పట్టణంలో ప్రతేడాది నిర్వహించే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంత్యుత్సవ కమిటీకి ఛైర్మన్‌గా ఎరుకల కృష్ణను ఎన్నుకున్నారు. గురువారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంత్యుత్సవ కమిటీ కన్వీనర్ ఎస్.దేవసహాయం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్‌గా ఉపాధ్యాయులు ఎరుకల కృష్ణ, సభ్యులుగా ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ డి.బాలయ్య, జి.ఆనంద్ చైతన్య, కదిరికోట ఆదెన్న, రుద్రాక్షల పెద్దయ్య, మాల ఉసేని, ఎమ్‌డి.శ్రీనివాసులు (టీచర్), రుద్రాక్షల బజారి, సోగనూరు ఆనందరావు, ఎస్.రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని, కనకవీడు రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏప్రిల్ 14న పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో వేలాది మందితో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంత్యుత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు, దళిత నాయకులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో శ్రీరామనవమి సందర్భంగా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు విశేష పూజలు నిర్వహించారు. గురువారం శ్రీరామ నవమి సందర్భంగా పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు పూజా మందిరంలో మూల రాములు, జయరాములు, దిగ్విజయరాముల మూర్తులను స్వర్ణ పీఠం ఉంచి క్షీరాభిషేకం నిర్వహించారు. పంచామృతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతులు ఇచ్చారు. **కోసిగి (రూరల్)**లోని వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద మండలంలోని వాల్మీకి నాయకుల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. ముందుగా శ్రీరాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గోపాలచారి ఆధ్వర్యంలో శ్రీరాముడికి పంచామృతం, మహా మంగళ హారతులు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **ఆదోని** నియోజకవర్గంలో శ్రీరామ నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. పెద్దతుంబలం గ్రామంలో శ్రీరామ ఆలయంలో శ్రీరాముని కల్యాణ మహోత్సవం వైభవంగా సాగింది. టిడిపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే టిడిజి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, టిడిపి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు మాన్వి దేవేంద్రప్ప, బసాపురం రామస్వామి, వడ్డెమాన్ గోపాల్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీరాములు, మురళీ, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున, గిరిధర్, మద్దికెర రామకృష్ణ, ఎమ్‌డి.హుసేన్, బిటి.శ్రీనివాస్, బాబురావు, శివయ్య స్వామి పాల్గొన్నారు. అలాగే 23వ వార్డు శంకర్ నగర్ కాలనీలో గల బేడ బుడగ జంగం అభయాంజనేయ దేవస్థానంలో వేదాంతం రంగనాథాచార్యుల చేతులమీదుగా సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే తనయుడు మనోజ్ రెడ్డి, వైసిపి 23వ వార్డు ఇన్‌ఛార్జీ నాయకులు మాధవరెడ్డి, వీరభద్రారెడ్డి, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని రాజా నగర్, కౌతాళం, మేలిగనూర్, బుడుముల దొడ్డి, కుంభాలనూరు క్యాంప్, కామవరం తదితర గ్రామాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



మంత్రాలయంలో పూజలు నిర్వహిస్తున్న పీఠాధిపతులు



ఆదోనిలో భూపాల్ చౌదరి పూజలు




కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన మనోజ్ రెడ్డి, నాయకులు

కౌతాళంలో





కోసిగిలో పూజలు నిర్వహిస్తున్న వాల్మీకి నాయకులు





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి ఆదేశించారు.

గురువారం నంద్యాల పట్ట ణంలో తరుణీ హోటల్ నందు ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల నియో జకవర్గ సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, సచివాలయ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, సచివాలయాల ఇన్చార్జిలతో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిస, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిపి మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, గోస్పాడు ఎంపీపీ ఆర్థర్ సైమన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్స్ విజయ శేఖర్ రెడ్డి, సిద్ధం శివరం, యలూరు సొసైటీ ప్రెసిడెంట్ రామసుబ్బారెడ్డి, నంద్యాల మండలం సచివాలయ కన్వీనర్ బసవేశ్వర రెడ్డి, మరియు మున్సిపల్ కౌన్సిలర్స్ కోఆప్షన్ సభ్యులు నంద్యాల గోస్పాడు మండలం సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాహన దారులపై టోల్ ట్యాక్స్ బాదుడు..

- 5 నుండి 10 శాతం పెంచుతూ కేంద్రం నిర్ణయం
- ఏప్రిల్ 1 నుండి అమలు



ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

టోల్ ట్యాక్స్ పేరుతో వాహన దారులపైన మోడీ ప్రభుత్వం భారం వేయబోతుంది. టోల్ టాక్స్ 5 నుండి 10 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల వాహన దారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. నంద్యాల నుండి కర్నూలుకు వెళ్లి రావాలంటే 24 గంటల లోపు రూ.500 పైననే టాక్స్ కట్ అవుతుంది. నంద్యాల హైవే మీద వాహనాలు కర్నూలుకు వెళ్లాలంటే రెండు టోల్ గేట్లు దాటుకొని వెళ్లాలి. ప్రస్తుతం టోల్ గేట్ ఛార్జ రూ.180 నుండి 200 వరకు ఉంది. ఇప్పుడు 5 నుండి 10 శాతం పెరుగనుండటంతో వాహన దారుల పైన మరింత భారం అంటే రూ.500 పైననే పడనుంది. దీంతో చూస్తే మరింత భారం పడనుంది. ఇప్పటికే వంట గ్యాస్ ధర పెంచడం తోపాటు పేద, మధ్య తరగతి ప్రజానీకంపై మోయలేని భారాలు వేసిన కేంద్రం ఇప్పుడు రవాణా రంగంపైన పడింది. టోల్ గేట్ చార్జీలను ప్రభుత్వ అధీనంలోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం పెంచుతూ పోతోంది. ఈ ఏడాది కూడా ఏప్రిల్ 1వ తారీఖు నుండి పెంచిన టోల్ టాక్స్‌లను వాహన దారుల నుండి వసూలు చేయబోతున్నారు. టోల్ ట్యాక్స్ చార్జీలు పెర గడం వలన ప్రజలపైన భారం పడటమే, కాకుండ నిత్యావసర ధరలు కూడా పెరుగతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఆర్‌టిసి పైన, ట్రాన్స్ పోర్ట్ రంగాలపైన కూడా తీవ్ర ప్రభావం చూపబోతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. టోల్ టాక్స్ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

శుభాకాంక్షలు తెలియజేస్తూనే పన్నుల భారం

మోడీ ప్రభుత్వం శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ ప్రజలందరిపైన వివిధ రకాల పన్నుల భారం వేస్తోంది. అందులో ప్రధానంగా టోల్ ట్యాక్స్ రవాణా రంగం మొత్తం దెబ్బతీసే పరిస్థితి నెలకొంది. ఈ టోల్ టాక్స్ ఆర్టీసీపైన కూడా పడితే ఆర్టీసీ వారు ప్రయాణికుల పైన భారం వేస్తారు. కావున టోల్ టాక్స్ రవాణా రంగమే కాదు దేశ ప్రజలందరి పైన భారం పడుతుంది. బంగారు సిమెంటు ఇల్లు నిర్మించుకునే వాళ్ళు తీసుకునే బ్యాంకు రుణాల పైన విద్యుత్తు పైన ఏప్రిల్ ఒకటి నుండి అమల్లో వచ్చే పరిస్థితి ఉంది. దేశ ప్రజలను మోసం చేసే దీనిపైన సిఎం జగన్మోహన్ రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్రబాబు స్పందించాలి. రేబోయే రోజుల్లో బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- మస్తాన్ వలి,
జిల్లా కార్యదర్శి, నంద్యాల జిల్లా ఆవాజ్ కమిటీ

టోల్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి



టోల్ చార్జీలను 10 శాతం పెంచాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ప్రజలపై భారం. ఇప్పటికే పెట్రోలు, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, అన్ని రకాల స్పేర్ పార్ట్స్ ధరలు పెరిగిన నేపథ్యంలో రవాణా రంగం కుదలైపోతోంది. ప్రతి సంవత్సరము టోల్ టాక్స్‌ను పెంచడం సరికాదు. ఇప్పటికే భారీ వాహనాలు నెలకు పదివేల రూపాయలకు పైగా టోల్ టాక్స్ చెల్లిస్తున్నాయి. ఇంకా వారి పైన 10 శాతం భారం వేయడం రవాణా రంగాన్ని దెబ్బతీయటమే. టోల్ టాక్స్ వెంటనే ఉపసంహరించుకోవాలి.

- టి. రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి సిపిఎం.

టోల్ టాక్స్ పెంచడం దారుణం



టోల్ టాక్స్ పెంచడం దారుణం. రకరకాల పేర్ల మీద కేంద్రం నిత్యావసర ధరలు పెంచి, పిడుగులాంటి భారాలు సామాన్యులపై వేస్తున్నారు. కనీసం ప్రజలు రోడ్లపైకి వచ్చిన పన్నుల పేరుతో మోడీ ప్రభుత్వం వేదిస్తోంది. బిజెపి కేంద్ర ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనం. తక్షణం టాక్స్ పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి.

– ఏ. నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి సిఐటియు

విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల భారం ఉపసంహరించుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి యేసు రత్నం



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి యేసు రత్నం

ప్రజాశక్తి - ఆత్మకూరు

విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల భారం ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం, పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, నాయకులు డి రామ్ నాయక్‌లు డిమాండ్ చేశారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలను పెంచలేదని ఒకవైపున నోటిఫికేషన్ జారీ చేస్తూ, మరోవైపు సర్దుబాటు చార్జీల పేరుతో దొడ్డిదారిన భారాలు వేయడం మోసపూరితం అన్నారు. ప్రతి నెల వసూలు చేయడమే కాకుండా మళ్లీ సంవత్సరాంతంలో అవసరమైతే అదనంగా సర్దుబాటు భారం మోపే ప్రమాదం కూడా ఉంది. గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం 1400 కోట్ల రూపాయలు విద్యుత్ ఛార్జీలకు పెంచి భారం మోపిందన్నారు. 2014–19 సంవత్సరాల మధ్య వినియోగించుకున్న విద్యుత్‌కు ఇప్పుడు 36 నెలల పాటు యూనిట్‌కు 25 పైసలు చొప్పున వసూలు చేస్తున్నారన్నారు. దీని వలన 2900 కోట్ల రూపాయల భారం పడిందన్నారు. 2020– 21లో వినియోగించుకున్న విద్యుత్‌పై యూనిట్‌కు 65 పైసలు వరకు 2023 ఏప్రిల్ నుండి అదనంగా వసూళ్లకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పేరుతో 3083 కోట్ల రూపాయల భారం వినియోగదారులపై పడనుందన్నారు. మళ్లీ స్మార్ట్ మీటర్లు పెట్టి ఆ వ్యయాన్ని నెలవారీగా ప్రజలపై వేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. పలురూపాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారాలు మోపుతోందన్నారు. బడా కార్పొరేట్ కంపెనీల నుండి విద్యుత్ అధిక రేట్లకు కొనుగోలు చేస్తూ ఆ భారాన్ని ప్రజలపై మోపుతున్నారని మండిపడ్డారు. అదాని, తదితర కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసే రీతిలో బొగ్గు అధిక రేట్లకు కొనుగోలు చేసి సర్దుబాటు చార్జీల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దండుకుంటునాయని వారు ఆరోపించారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, తగ్గిస్తామని మాట చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మాట తప్పిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతినెల విద్యుత్ సర్దుబాటు చార్జీలు విధించి, భారాలు వేసే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల మెడిసిన్స్ పైన , టోల్గేట్స్ పైన, డిజిటల్ సేవలోపైన యూజర్ చార్జీల పేరుతో ప్రజల పైన భారాలు వేయడాన్ని ప్రజలు ప్రతిఘటించాలని వారు కోరారు.

సిపిఎం కార్యాలయ నిర్మాణానికి సహకారం అందిస్తా

- శంకుస్థానలో పాల్గొన్న ఎమెల్యే తొగురు ఆర్థర్

ప్రజాశక్తి - ఆత్మకూరు (నందికొట్కూరు)

సిపిఎం కార్యాలయం నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నందికొట్కూరు శాసనసభ్యులు తోగురు ఆర్థర్ అన్నారు. గురువారం నందికొట్కూరు సిపిఎం కార్యాలయానికి శంకుస్థాపన సిపిఎం జిల్లా కార్యదర్శి పి రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు, అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా శాసనసభ్యులు తోగూరు ఆర్థర్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసేందుకు తన వంతు కృషి చేస్తా అన్నారు. సిపిఎంఉద్యమ అవసరాల కోసం నిర్మించే కార్యాలయానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో సిపిఎం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో సిపిఎం కార్యాలయం నిర్మాణం చేసుకోవడం వల్ల ఈ ప్రాంత ఉద్యమాల ఉపయోగపడుతుందని వారు అన్నారు. 2019లో కరోనా సందర్భంగా సిపిఎం కార్యాలయాలు కరోనా కేంద్రాలుగా మార్చి ప్రజలకు సేవలు అందించడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం మాజీ శాసనసభ్యులు ఐజయ్య మాట్లాడుతూ తాను మొదటి నుండి దళితుల కోసం, వెనుకబడిన బడుగు బలహీన వర్గాల ప్రయోజనాల కోసం సిపిఎంతో కలిసి పనిచేయడం జరుగుతుందని వారు తెలిపారు. సబ్ ప్లాన్ నిధుల కోసం పనిచేయడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు రఘురాం మూర్తి, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు నాయుడు, జలసాధన సమితి నాయకులు అచ్చన్న, అల్లూరు వైసీపీ నాయకులు రవి, కర్నూలు సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయి, ప్రజాశక్తి ఆత్మకూరు డివిజన్ ఇన్‌చార్జి హనుమంతు, పాములపాడు ఆత్మకూరు సిపిఎం నాయకులు స్వా మన్న, రణధీర్, సిపిఎం నాయకులు కే భాస్కర్ రెడ్డి, పి వెంకటేశ్వర్లు, పి పకీర్ సాహెబ్, బేస్తరాజు, ఆంజనేయులు, ఓబ్లేస్, ఈశ్వరమ్మ, మద్దిలేటి, సాయిదాబి, రంగమ్మ, సోడా బిబి, ఆర్ జయ, నాగన్న, గోపాలకృష్ణ, ఎం కర్ణ, ఎస్ఎఫ్ఐ కుమార్, ఏఎస్ఎఫ్ఐ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

సిపిఎం కార్యాలయ నిర్మాణానికి విరాళం

సిపిఎం కార్యాలయం నిర్మాణానికి మహిళా నాయకురాలు రజియా బి రూ.10 వేలు విరాళం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె ఈశ్వరమ్మ రూ.10,000, పారుమంచాల గ్రామానికి చెందిన చల్ల లోకా రెడ్డి రూ.10000, ముళ్ళ మహ్మద్ హుస్సేన్ రూ.10000, పోతులపాడు హుస్సేన్ బి పదివేల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న సిపిఎం నాయకులు



రంజాన్ వేళలు

గురువారం
ఇఫ్తార్ : 6 : 35

శుక్రవారం
సహేరి : 4 : 51



ఎమ్మెల్యేకు గజమాల వేస్తున్న కార్మికులు

ఎమ్మెల్యే సహకారంతో సిడబ్ల్యూసి గోడౌన్ హమాలీల సమస్య పరిష్కారం

- శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సహకారంతో సిడబ్ల్యూసి గోడౌన్ హమాలీల సమస్య పరిష్కరం అయ్యిందని సిడబ్ల్యూసి హమాలీలు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యే గృహంలో ఎమ్మెల్యేను కలసి ఆయనకు గజ మాలవేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హమాలీలు మాట్లాడారు. రైల్వే వాగన్ల ద్వారా వచ్చే ధాన్యం నేరుగా సిడబ్ల్యూసి గోడౌన్ చేరేదని, ఈ మధ్యకాలంలో ప్రైవేటు గోడంలలో ధాన్యం నిలిపే ప్రక్రియ మొదలుపెట్టి పూర్తిగా సిడబ్ల్యూసి గోడౌన్‌కు రాకపోవడంతో హమాలీలు ఇబ్బంది పడిన పరిస్థితి నెలకోనేదన్నారు. నంద్యాల పట్టణంలోని సి డబ్ల్యూసి గోడౌన్ లో పనిచేసే హమాలీలు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను గతంలో తాము ఎమ్మెల్యేకు వివరించామన్నారు. నాడు ఎమ్మెల్యే సిడబ్ల్యూసి గోడౌన్ సమస్యను పరిష్కారం చేస్తానని, తగు న్యాయం చేస్తానని హమాలీలకు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి సంబంధిత అధికారులతో సంప్రదించి సమస్యను పరిష్కరించారని పేర్కొన్నారు.

పెద్ద కంబలూరులో దారిదోపిడి

- వెండి గొలుసు నగదు అపహరణ

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని పెద్ద కంబలూరు మెట్ట దగ్గర దారి దోపిడీ జరిగింది. ఈ దోపిడీలో పెద్దకంబలూరు గ్రామానికి చెందిన పెద్ద మాబుకు చెందిన వెండి గొలుసు కొంత నగదును దొంగ అపహరించుకు వెళ్లారు. గ్రామస్తుల వివరాలు మేరకు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా పూజలు నిర్వహించేందుకు గ్రామ పెద్దలు నిశ్చయించి పురోహితుని తీసుకురావాలని పెద్ద మాబుకు చెప్పారన్నారు. దీంతో ఆయన బైకుపై ఉదయమే సిరివెళ్లకి వెళు తుండగా పెద్ద కంబాలూరు మెట్ట దగ్గర వెళ్లగానే గుర్తుతెలియని వ్యక్తి పల్సర్ బైక్ పై వచ్చి కత్తితో బెదిరించి అతని మెడలో ఉన్నటువంటి వెండి గొలుసు కొంత నగదును దొంగతనంగా తీసుకువెళ్లారన్నారు. వచ్చిన వ్యక్తి మంకీ మాస్కు ధరించి ఉండటంతో గుర్తుపట్టలేకపోయానని బాధితుడు తెలిపారు. ఈ విషయంపై రుద్రవరం ఎస్సై నిరంజన్ రెడ్డిని అడుగగా ఫిర్యాదు అందిందని విచారణ చేపడతామన్నారు.

ప్రజాప్రయోజనాల కోసమే
నిరంతర వైద్య, విద్యా సదస్సులు

- ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ



సదస్సు ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ

ప్రజాశక్తి - నంద్యాల

ప్రజా ప్రయోజనాల కోసమే నిరంతరం వైద్య విద్యా సదస్సులను నిర్వహిస్తున్నామని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అన్నారు. గురువారం భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ, తిరుమల పునీత్ ఈ ఎన్ టి, స్కిన్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ హరితల నిర్వహణలో స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్‌లో చెవి, ముక్కు, గొంతు వ్యాధుల ఒకరోజు వైద్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా అధ్యక్షతన జరిగిన సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, నూతన వైద్య విధానాలు వైద్యులకు వివరించడానికి నిరంతర వైద్య, విద్యా సదస్సులు ఏర్పాటు చేస్తారన్నారు. పాల్గొన్న వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని పెంచుకోవడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన ఆధునిక వైద్యాన్ని అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు. ఐఎంఏ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రాంతీయ వైద్య విజ్ఞాన సదస్సులు రాష్ట్రమంతా ఏర్పాటు చేస్తున్నామని, అందులో భాగంగా నంద్యాల ఐఎంఏ ఈ సదస్సు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ప్రముఖ చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ "హఠాత్తుగా సంభవించే వినికిడి లోపాలు" అనే అంశంపై ప్రసంగించారు. మల్లారెడ్డి వైద్య కళాశాల చెవి, ముక్కు, గొంతు వైద్య విభాగ ప్రధాన ఆచార్యులు, శాఖాధిపతి డాక్టర్ రామకృష్ణ సమన్వయకర్తగా వర్టిగో (కళ్ళు తిరిగి పడిపోయినట్లు అనిపించడం) అంశంపై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో ప్రముఖ చెవి ముక్కు గొంతు వైద్యులు వైద్యులు డాక్టర్ మధుసూదన రావు, ప్రముఖ నరాల నిపుణులు డాక్టర్ వరదరాజ, ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సహదేవుడు, ప్రముఖ గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ క్రాంతి చైతన్య, ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి పాల్గొని వెర్టిగో అంశంపై వివిధ కోణాలను చర్చించి సదస్సులో పాల్గొన్న వైద్యుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్ రావకృష్ణ, డాక్టర్ జ్యోతి రామకృష్ణలను ఘనంగా సత్కరించారు. పాల్గొన్న వక్తలకు డాక్టర్ రవి కృష్ణ జ్ఞాపికలు అందించి అభినందించారు. ప్రారంభోత్సవ సభలో ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఏపీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, నంద్యాల ఐఎంఏ శాఖ కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ పనిల్, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు, శాంతిరాం జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, శాంతిరాం వైద్య కళాశాల ఈ. ఎన్ .టీ . శాఖాధిపతి డాక్టర్ రవిబాబు, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ వసుధ, నంద్యాల మహిళా విభాగం నాయకులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మదా, డాక్టర్ మాధవి పాల్గొన్నారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ ఈ సదస్సుకు రెండు నిరంతర వైద్య విద్య పాయింట్స్ కేటాయించి హాజరైన వైద్యులకు సంబంధిత సర్టిఫికెట్లను అందజేశారు. సదస్సుకు అధిక సంఖ్యలో వైద్యులు హాజరయ్యారు.



శ్రీశైలంలో శ్రీరామనవమి వేడుకలు

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలో శ్రీరామనవమి వేడుకలు గురువారం సాంప్రదాయబద్ధంగా జరిగాయి. ఇందులో భాగంగా క్షేత్రంలోని పాతాళగంగా మెట్ల వద్ద ఉన్న ప్రసన్న ఆంజనేయస్వామి ప్రాంగణంలో సీతారాముల ఆలయంలో సీతారాముల కళ్యాణం వేడుకలు నిర్వహించారు. ముందుగా గణపతి పూజ , ఆంజనేయ స్వామి పూజ కంకణ ధారణ కంకణ పూజ గౌరీ పూజ మాంగళ్య పూజ సీతాదేవి మాంగళ్య ధారణ పూజలు సంప్రదాయపద్ధంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రుద్రవరం పిఎస్‌ను డిఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆళ్లగడ్డ డిఎస్పి సుధాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ లో కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. నాటు సారా ఇతర కేసుల్లో పట్టుబడ్డ వాహనాలను పరిశీలించారు. అనంతరం శ్రీరంగాపురం గ్రామంలో ఇటీవల ఎస్సీలపై జరిగిన దాడి కేసుకు సంబంధించి విచారణ జరిపారు. సిఐ చంద్రబాబు నాయుడు, ఎస్సై నిరంజన్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సంబరంగా సీతారాముల కళ్యాణం



భూమానగర్‌లో సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

ప్రజాశక్తి - విలేకరులు

చాగలమర్రి : మండలంలో శ్రీరామనవమి వేడుకలు మిన్నంటాయి. పట్టణంలో ప్రధానంగా బసవన్నకట్ట కోదండ రామాలయం,భూమానగర్ రామాలయం,తదితర రామాల యాలలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. స్థానిక మల్లెంవీధిలోని రామాలయంలో ఆహోబిళ ఆలయ వేదపండితులు శ్రీ ఫణిరాఘవచార్యులు ఆధ్వర్యంలో వివాహ ప్రధాన హోమం శాస్త్రోక్తంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. **పాములపాడు:** మండల కేంద్రం పాములపాడు, తుమ్మలూరారు, కృష్ణానగర్, ఎర్ర గూడూరు, భానుముక్కల, వానాల వేంపెంట, బానకచర్ల గ్రామాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామాలయాల నందు సీతారాముల వారి కల్యాణోత్సవాలను వైభవంగా నిర్వహించారు. కృష్ణానగర్ గ్రామంలో ఎమ్మెల్యే ఆర్థర్ హాజరై పూజలు నిర్వహించారు. తుమ్మలూరారు గ్రామంలో జెడ్పిటిసి దంపతులు జడ్పిటిసి జ్యోతి, రామలింగేశ్వర్ రెడ్డి సీతారాముల కళ్యాణం జరిపించారు. కళ్యాణం అనంతరం పాయసం, పానకం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాలలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శ్రీరామనవమి వేడుకలు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఉచిత అన్నదానం చేపట్టారు. **రుద్రవరం :** మండలంలో శ్రీరామ నవమి పండుగ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం రుద్రవరంలోని బెస్త కాలనీలోని కోదండరాం ఆలయంలో ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణము వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి హాజరయ్యారు. అలాగే కోటకొండ, ఎల్లా వత్తుల ,పెద్ద కంబలూరు, చిన్న కంబలూరు, కొండమాయపల్లి, పేరూరు, నరసాపురం, ఆలమూరు, ఆర్ నాగులవరం, టి లింగం దిన్నె, ముత్తలూరు, చిత్రేనిపల్లి చందలూరు, మందలూరు, తదితర గ్రామాల్లో చలవ పందిళ్ళ మధ్య భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

తరువాయి 6లో..



గడ్డివాము దగ్ధం

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

మండలంలోని బిజినవేముల గ్రామంలో మాజీ సర్పంచ్ భక్త ప్రహ్లాద రెడ్డి గడ్డివాము దగ్ధమైంది. పది రోజుల క్రితమే ఈ గడ్డివామును కలంలో వేసినట్లు ఆయన తెలిపారు. గురువారం మధ్యాహ్నం గడ్డివాము అంటుకోవడంతో బనగానపల్లె నుంచి ఫైర్ ఇంజన్ మంటలను ఆర్పడం జరిగింది. సుమారు ఐదు లక్షల పైన నష్టం జరిగిందని ఆయన తెలిపారు.



బషీర్ కు ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

మృతుడి కుటుంబానికి మాజీ సర్పంచి బిసి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఖాజీవాడకు చెందిన జట్కా ఇబ్రహీం కుమారుడు జట్కాబషీర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం పట్టణంలోని మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి నివాసంలో జట్కాబషీర్‌కు బిసి రాజారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. బషీర్ అనారోగ్యంతో ఎలాంటి పని చేసుకోలేక కుటుంబం ఆర్థిక ఇబ్బంది పడుతుండగా ఈ విషయం తెలుసుకున్న రాజారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. బషీర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని బిసి రాజారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్కమ్ స్టూడియో అల్తాఫ్, టిప్ టాప్ కలాం,రాయలసీమ సలాం, హాజీ, అను, జహీర్ నాగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చౌడేశ్వరి దేవస్థానానికి ఆర్థిక సహాయం చేస్తున్న భక్తులు

చౌడేశ్వరి దేవస్థానం అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానం దేవస్థానం అభివృద్ధికి ఉయ్యాలవాడకు చెందిన బుడ్డా ఈశ్వర్ రెడ్డి, భార్య తులశమ్మ కుమారుడు బుడ్డా రాహుల్ కుమార్ రెడ్డి భార్య నిహారికలు లక్ష రూపాయల నగదును ఆలయ మాజీ చైర్మన్ పి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులకు గురువారం అందజేశారు.

ఘనంగా శోభాయాత్ర

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్‌లోని శ్రీఅభయ ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ ఆచారి స్వామి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం శోభాయాత్ర ప్రారంభమయ్యింది. ఆచారి కాలనీ నుంచి పాత బస్టాండ్ మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు శోభాయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం ధర్మ జాగరణ సమితి, వాల్మీకి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం...

పట్టణంలో శ్రీరామనవమి పర్వదిన సందర్భంగా రామాలయాలు భక్తులతో పోటెత్తాయి. స్థానిక కోదండ రామాలయంలో గురువారం శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రామాలయ పూజారి రామనాథం ఆధ్వర్యంలో అర్చకులు సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కళ్యాణోత్సవంలో పాల్గొ న్నారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



సీతారాముల కళ్యాణం

అహోబిలంలో..

అహోబిలం మఠంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీదేవి, భూదేవి, ప్రహ్లాద వరద స్వామి లను దిగువ ఆలయం నుండి అహోబిల మఠంకు తీసుకొచ్చారు. అహోబిల మఠంలో ఉన్న సీతారామ లక్ష్మణ సమేత ఉత్సవ విగ్రహాలకు ఉదయం నవకలశ తిరుమంజనం జరిగింది. సాయంత్రం ప్రహ్లాద వరద స్వామికి ప్రత్యేక అలంకరణలో ప్రత్యేక పూజ,ఉత్సవం నిర్వహించారు. అనంతరం కళ్యాణాన్ని నిర్వహించారు.

గిరిజన యువకుడి మృతిపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

మండలంలోని నందికుంట గూడెంకి చెందిన చెంచు గిరిజన యువకుడు నిమ్మల వెంకటేశ్వర్లు మృతిపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, డివిజన్ అధ్యక్షులు శ్రీను నాయక్‌లు డిమాండ్ చేశారు. గురువారం దుద్యాల రహదారి భవనాసి నందు లభ్యమైన వెంకటేశ్వర్ల మృతదేహాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ నుండి నిమ్మల వెంకటేశ్వర్లు అదృశ్యమైనట్లు మృతుని అక్క, భార్య పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి 16 రోజులు అయినప్పటికీ మృతుని చావు గల కారణాలు నేటికీ తెలియరాలేదన్నారు. మృతుని ఒంటిపై ఉన్న గాయాలను పట్టి విద్యుదాఘాతం వల్ల చనిపోయినట్లు అనుమానం ఉన్నట్లు తెలిస్తోం దన్నారు. ఇంతవరకు విద్యుత్తు కంచె ఎవరు వేయించారు? వెంకటేశ్వర్లను అక్కడి నుంచి భవనాశి వాగు వరకు ఎవరు తీసుకెళ్లారు? అనే వివరాలు అనుమానంగా ఉన్నట్లు అర్థమవుతోందన్నారు. పొలం యజమానిని విచారించలేదు, కేవలం గిరిజనులను మాత్రమే విచారించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కొత్తపల్లి పోలీసులు కేసును తప్పుదోవ పట్టిస్తూనే ప్రయత్నం చేస్తున్నారని అనుమానాలు వస్తున్నాయన్నారు. అంతరించిపోతున్న చెంచు గిరిజనులను కాపాడందుకే ఉన్న ఐటీడీఏ అధికారులు కానీ, ప్రభుత్వ అధికారులు గానీ ఆ గిరిజన కుటుంబాన్ని ఇంతవరకు పరామర్శించలేదు అన్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ఐటిడిఏ అధికారులు నిష్పక్షపాతంగా గిరిజన మృతిపై విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గిరిజన యువకుడు నిమ్మల వెంకటేశ్వర్లు, భార్య శివమ్మ ఒకటిన్నర సంవత్సరం కొడుకు, వృద్ధుడైన తండ్రి ఉన్నారు. గిరిజన యువకుడు మరణించడం వల్ల ఆ కుటుంబం వీధిన పడిందని, ఐటీడీఏ అధికారులు ప్రభుత్వం ఆ కుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని వారు కోరారు.



మాట్లాడుతున్న నరసింహ నాయక్

జాతీయస్థాయి చిత్రకళలో

కోటేష్ ఆర్ట్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల పట్టణంలోని కోటేష్ ఆర్ట్ అకాడమీకి చెందిన విద్యార్థులు జాతీయస్థాయి చిత్ర కళా ప్రదర్శన పోటీలో ప్రతిభను చూపి పథకాలు సాధించారని కోటేష్ ఆర్ట్ అకాడమీ నిర్వాహకులు చింతలపల్లి కోటేష్ గురువారం తెలిపారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ, డ్రీమ్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయస్థాయి చిత్రకళా ప్రదర్శన పోటీలు జరిగాయి. ఈ పోటీలో మూడు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆ పోటీలకు కోటేష్ ఆర్ట్స్అకాడమీ నుండి 28 మంది విద్యార్థులు వేసిన చిత్రాలు పంపగా 22 మంది విద్యార్థులు బహుమతులు సాధించారని తెలిపారు. ఆల్ ఇండియా బాల చిత్రకళ అవార్డు పి మంజునాథ దక్కించుకున్నారని, 16 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్, ఐదుగురు రజత పథకాలు సాధించారన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన వారిలో రిషిత, లిఖిత, జ్ఞానేశ్వర్రెడ్డి ,షాహిత్, మధురిమ, నాగ శేష షేయన్ రెడ్డి, సాయి భవతి, సాయి హనీష్, అస్మిత, లాస్య శ్రీ, చర్విత, వాసు శ్రీ,గీతా మాధురి, శ్రీ మాన్య ,హేమ కేస్, వర్షిని రెడ్డి, తదితరులు ఉన్నారన్నారు. రజత పథకాలను వారిలో జోషిక, శ్రేష్ట, రాఘవైష్ణవి, హారిక జైత్ర సాధించారు. కోటేష్ ఆర్ట్స్ అకాడమీలో అభినందన సభను ఏర్పాటు చేసి అవార్డ్స్ సాధించిన చిన్నారులకు అవార్డ్స్ పథకాలు ప్రశంస పత్రాలు కోటేశ్ ఆర్ట్స్ నిర్వాహకులు చింతలపల్లి కోటేష్ అంద జెసి అద్భుతమైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



సాధించిన పథకాలు చూపుతున్న చిన్నారులు

విద్యార్థినీలకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ



విద్యార్థినీలకు అట్టలు అంద చేస్తున్న జెడ్పిటిసి, వైస్ ఎంపిపి

ప్రజాశక్తి - పగిడ్యాల

పగిడ్యాల కస్తూర్బా పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థినిలకు జెడ్పిటిసి పుల్యాల దివ్య, ఉపాధ్యాక్షురాలు పల్లే అరుణామ్మ చేతుల మీదుగా గురువారం పరీక్ష అట్టలు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. భయం వీడినప్పుడే విజయం సాధించాగలమన్నారు. ప్రతి విద్యార్థిని భయపడకుండా 10వ తరగతి పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలన్నారు. 10వ తరగతి నుంచి పరీక్షలులో ప్రతిభ కనబరిచి ఉన్నత చదవులు చదవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పల్లే సత్యనారయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి - ఆత్మకూరు

పట్టణంలోనిప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నాడు పౌజియ కరీం ఫౌండేషన్ ద్వారా ఉర్దూ ప్రథమ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్లను, అధ్యాపకులకు గౌరవ వేతనాలను పంపిణీ చేశారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు వందమంది విద్యార్థులకు స్కాలర్షిప్లు, అధ్యాపకులకు నాలుగు లక్షలు గౌరవ వేతనము ఫౌండేషన్ ద్వారా ఎంఏ కరీం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఆసియా మారూఫ్, ఆత్మకూర్ ఎస్సై హుస్సేన్ బాష, ఫౌండేషన్ సెక్రటరీ అబ్దుల్ ఆలిం, వైసీపీ నాయకులు వరాల మాలిక్ షఫీ ఉల్లా, శాలి, పైల్వాన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

అవుకు : మండలంలో శ్రీరాముని వేడుకలను భక్తులు, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గురువారం అవుకు పట్టణంలోని రాజవీధిలో ఉన్న శ్రీ కోదండరాములస్వామి ఆలయంలో ఉదయం నుండి స్వామివారికి అర్చనలు అభిషేకాలు సహస్రనామార్చనలు కుంకుమార్చనలను భక్తులు నడుమ ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా రాములు వారి గుడికి గంటుగారి పవన్ కుమార్ అనే భక్తుడు వెండి వస్తువులను బహుమతిగా అందించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



శ్రీరాముల గుడికి వెండి వస్తువులను ఇస్తున్న భక్తులు



పార్టీ కార్యాలయంలో నవమి వేడుకలు నిర్వహించి పానకం వడపప్పు పంపిణీ చేసిన భూమ జగత్ విఖ్యాత రెడ్డి

టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

ప్రజాశక్తి - శిరివెళ్ల

మండల పరిధిలోని గోవిందపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం ఆ పార్టీ యువ నాయకులు భూమా జగత్ విక్యాత రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాజీ సొసైటీ చైర్మన్ గంగ దాసరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు పార్టీ అభిమానులకు భూమా చేతుల మీదుగా పానకం, వడపప్పు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమి శుభ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో తులతూగాలని భూమా జగత్ విఖ్యాత రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగ దాసరి లక్ష్మిరెడ్డి, నాగేశ్వరారెడ్డి, గోపాల్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచర్ల పట్టణంలోని హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పొందుటకు దరఖాస్తుల చేసుకోవాలని అధ్యక్షుడు డి దస్తగిరి గురువారం తెలిపారు. ఈ కంప్యూటర్ శిక్షణను సాయి కంప్యూటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో బేతంచర్ల పాత బస్టాండ్ లోని భారత బేకరీ దగ్గర నిర్వహిస్తున్నామని దస్తగిరి తెలిపారు. ఆసక్తి కల యువతీ యువకులకు అర్హత పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ దరఖాస్తులు ఏప్రిల్ 4వ తేదీ లోపల సాయి కంప్యూటర్స్ కార్యాలయం నందు ఇవ్వాలని అన్నారు.

గుండె పోటుతో వైసిపి కార్యకర్త మృతి

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని ప్రాతకోట గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త వెల్దుర్తి తెలుగు వెంకటరమణ (55) గురువారం గుండెపోటుతో మృతి చెండాడు. వైసిపి నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సగిలేన వెంకటరమణ, వైసిపి నాయకులు ఎర్రం వెంకటరెడ్డి. మాసీదుల సుభాన్‌బాష, లుగు వెంకటేశ్వర్లు, తెలుగు లక్ష్మాన్న వెంకటరమణ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ ఆదేశాల మేరకు మృతుడి కుటుంబ సభ్యులకు రూ 5వేలు ఆర్థిక సహాయం అందించారు.



ముమ్మరంగా చలివేంద్రాలు ప్రారంభం



చాగలమర్రి : చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ,ఎస్ఐ లు

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలోని నోబెల్ థియేటర్ సమీపంలో 'మేము సైతం' స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు,ఎస్ఐ రమణయ్యలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసారన్నారు. అనంతరం ఎంపిపి,ఎస్ఐలను సంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు. అలాగే ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లను,పానకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వహకులు,ఏపిఎస్పి కానిస్టేబులు రంజిత్ కుమార్,బిసి సంఘం నాయకులు లక్ష్మినారాయణ గౌడ్,కండక్టర్ పీరయ్య, నరసింహులు, సుబ్బరాయుడు,సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు,స్వచ్ఛంద సంస్థ సభ్యులు సుబ్బారెడ్డి, రాజ్‌కుమార్, రాజేంద్ర,నరసింహ,మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

కురుకుంద గ్రామంలో..



కురుకుంద గ్రామంలో..

ఆత్మకూర్ : మండలంలోని కురుకుంద గ్రామంలో గురువారం స్థానిక ఎంపీటీసీ రాజ్యలక్ష్మి, సర్పంచ్ సంయుక్తంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీరామ నవమి సందర్భంగా చలివేంద్ర ప్రారంభించడంతో మొదటి రోజు పానకాన్ని సైతం ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుకుంద గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు.

గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో

నంద్యాల : శ్రీరామ నవమిని పురస్కరించుకొని గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన్నట్లు గ్రీన్ సొసైటీ అధ్యక్షుడు దండు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వేసవికాలం ముగిసే వరకు 70 రోజులపాటు చలివేంద్రాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఏడాదిలాగే శ్రీనివాస నగర్ లోని రామకృష్ణ డిగ్రీ కళాశాలకు వెళ్లే రహదారిలో ఈ ఏడాది కూడా చలివేంద్రం ఏర్పాటు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. సొసైటీ గౌరవాధ్యక్షులు రఘువీర్ మాట్లాడుతూ వేసవిలో ప్రతి ఏడాది గ్రీన్ సొసైటీ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసే చలివేంద్రాన్ని ప్రజలు పెద్ద ఎత్తున వినియోగించుకోవడం హర్షణీయమన్నారు. ఈ ఏడాది చలివేంద్రం నిర్వహణకు సహకారం అందించిన సొసైటీ గౌరవ సలహాదారు గంగవరం మల్లేశ్వర్ రెడ్డిని సలహా సభ్యుడు బత్తుల శివకుమార్‌ను రఘువీర్ అభినందించారు. చలివేంద్రం ప్రారంభం సందర్భంగా శ్రీరాముని చిత్రపటానికి గంగవరం మల్లేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం మిఠాయిలు,వడపప్పు, పానకం పంపిణీ చేశారు.కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పోసా శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కేశవ, సాయినాథ్, డివి సుబ్బయ్య, శ్రీనివాసరెడ్డి, సంతోష్, భవాని తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్ సొసైటీ ఆధ్వర్యంలో

సంబరంగా సీతారాముల కళ్యాణం



పాములపాడు మండలంలో..



బనగానపల్లె : యాగంటి పల్లెలో సీతారాముల కళ్యాణం

5వ పేజీ తరువాయి..

భోయల కుంట్లలో ..

శిరివెళ్ల: మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. మండల టిడిపి కన్వీనర్ మాజీ ఎంపీపీ కాటంరెడ్డి శ్రీకాంతరెడ్డి దంపతులు సీతారాముల కల్యాణానికి ముత్యాల తలంబ్రాలను పట్టు వస్త్రాలను సమర్పించారు. **సంజామల :** మండలంలో శ్రీరామ నవమి సందర్భంగా దేవాలయాలు కిటకిటలాడాయి. భక్తి పాటలతో పిల్లలు, పెద్దలు పాటలు భజనలు చేశారు. **ఉయ్యాలవాడ:** మండలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.ఉయ్యాలవాడలోని రామాలయంలో పోచ రాధాకృష్ణ రెడ్డి ఆలయ ధర్మకర్త ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం నిర్వహించారు. **బనగానపల్లె మండలంలో.. బనగానపల్లె:** మండలంలో సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. యాగంటి పల్లె రామాలయంలో గ్రామ ఉపసర్పంచ్ బండి మౌళేశ్వర రెడ్డి దంపతులు సీతారాముల కళ్యాణాన్ని జరిపించారు. పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామీ దేవస్థానంలో జీర్ణోద్ధారణ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సీతమ్మ వారి తరుపున నూకల వాసంతి , నూకల విజయకుమార్ దంపతులు శ్రీ రామునితరుపున యడమకంటి రాజేశ్వరి యడమకంటి బాలమద్దిలేటీ రెడ్డి దంపతులు కూర్చుని సీతారాముల కళ్యాణాన్ని జరిపించారు. పట్టణంలోని నాయి బ్రాహ్మణ కాలనీలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మధుసూదన్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున ట్రెజరర్ శివయ్య ఆధ్వర్యంలో నవమి వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని బోయపేటలో పణి మెడికల్ స్టోర్ యజమాని శేషపాణి దంపతుల ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు.



రుద్రవరం మండలంలో..



సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

మహానంది క్షేత్రంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

మహానంది : మహానంది క్షేత్రంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతారామ కళ్యాణ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ముందుగా ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ మహేశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో కళ్యాణ వస్త్రాలు,తలంబ్రాలు, సౌభాగ్యద్రవ్యాలతో, మంగళ వాద్యాలు, వేదమంత్రాలు, పుష్పాలతో కళ్యాణ క్రతువు పూర్తయింది. ఈకార్యక్రమంలో ధర్మకర్తలు, దేవస్థానం సిబ్బంది, వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం హనుమ ద్వాహనంపై సీతాలక్ష్మణ హనుమత్సమేత కోదండరామస్వామి గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.